తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# పేటలో గ్రావెల్ మాపియా... పట్టించుకోని అధికారులు



నాయుడుపేట,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నాయుడుపేట-పెళ్ళకూరు మండలల్లో కొంత మంది అక్రమార్కులు ప్రభుత్వ భూముల నుండి గ్రావెల్ మాపియాకు పాల్పడుతున్న సంబందిత రెవెన్యూ, మైనింగ్, పోలీసులు పట్టించుకోవంలేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు. నాయుడుపేటలో ఎర్ర బంగారానికి మంచి గిరాకి ఉండటంతో అక్రమార్కుల వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగు తోంది. ప్రభుత్వ నిబంధనుల మెరకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల నుండి అనుమతులు తీసుకొని గ్రావెల్ తరలించాల్సి ఉండగా నాయుడుపేట పెళ్ళ కూరులో మాత్రం అలాంటి నిబంధనలు పట్టించోకుండా కొంతమంది అక్రమార్కులు ఇష్టారాజ్యంగా గ్రావెల్ మాపియాకు పాల్పడుతున్నారు. నాయుడుేఎటలో లేఔట్లు సదును చేయుటకు ఒకటిప్పర్ గ్రావెల్ 5000నుండి 7000 వరకు డిమాండ్ ఉండటంతో అక్రమార్కుల వ్యాపారం జోరుగా సాగుతుంది. పెళ్ళకూరు మండలం బంగా రంపేట ప్రభుత్వ భూముల, తెలుగంగా కాలువపట్టిని నాయుడుపేట పట్టణంలో నూతనంగా వేస్తున్న లేఔట్లుకు అక్రమంగా గ్రావెల్‌ను తరళిస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్నారు. ఈ విషయమై ప్రభాతవార్త గూడూరు మైనింగ్ ఎడిని వివరణ కోరగా ఆయన మాట్లడుతూ పెళ్ళకూరు, నాయుడుపేట మండలాల్లో గ్రావెల్ తరలించేందుకు ఏలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఎవరైన నిబంధనలకు విరుద్దంగా పాల్పడితే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకోని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# వరుస దొంగతనాలు...హడలిపోతున్న ప్రజలు

-నేరస్తులకోసం స్వయంగా కదలిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



జిల్లా ఎస్పీ నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన దృశ్యం

**ప్రభాతవార్త-తిరుపతి:** తిరుపతినగరం నిత్యం 50వేల మంది యాత్రికుల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం. మరో 20వేలమందివరకు పలు రకాల పనులపై, వ్యాపారాలకోసం తిరుపతికి వచ్చివెళుతుంటారు. వీరిలో ఎవరు మంచివాళ్ళో, ఎవరు నేరస్తులు, ఎవరు దొంగలు కనిపెట్టడం పోలీసులకు క్లిష్టంగా మారుతున్నా నగరం శివార్లలో వందలాది నిఘానేత్రాలతో నిరంతరం పర్యవేక్షణతోబాటు పోలీసుల గస్తీ ముమ్మరంగానే ఉంది. అయినా తిరుపతి నగరంతోబాటు శివార్లలో వరుస దొంగతనాలు జరిగిపోతుండటం, శివార్లలో ఇళ్ళను దొంగలు టార్గెట్‌చేసి సులభంగా విలువైన సొత్తు చోరీచేసుకెళ్ళి తప్పించుకుంటున్నారు. ఇలా పెరిగిపోతున్న దొంగతనాలను అరికట్టేందుకు, తప్పించు కుంటున్న దొంగలను పట్టుకోవాలనే ప్రధాన టార్గెట్‌చేసుకుని తిరుపతినేర రహితం లక్ష్యం చేసుకుని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు నగరంలో సుడిగాలి పర్యటన, ఆకస్మిక తనిఖీలు చేశారు. జిల్లా ఎస్పీగా 24వతేదీ బాద్యతలు చేపట్టిన ఈయన వరుసగా తిరుమల,తిరుపతిలో అనేక కార్యక్రమాలతో బిజీ అయ్యారు. శాఖపై మరింత పట్టుసాదించే వీలులేకపో యింది. ఇప్పుడు కొంత సమయం దొరకడంతో నేరాల నియంత్రణే ముందున్న లక్ష్యంగా తీసుకుని ఆయన స్వయంగా తిరుపతిలో రద్దీగా ఉండే ప్రాంతాలతోబాటు రైల్వేస్టేషన్, ఆర్టీసిబస్టాండు, ప్రధాన హోటళ్ళు, లాడ్జీలు కేంద్రీకృతమైన ప్రాంతాలను నిఘా పెట్టారు. రోడ్లపై నిలబడి స్వయంగా ఆయన సిసికెమెరాల పర్యవేక్షణతో బాటు ఎవరు వెళుతున్నారు, ఎవరు వస్తున్నారనేది నిశితంగా గమనిస్తున్నారు. ఇంకా యాత్రికులు లగేజీలు భద్రపర చుకునే కేంద్రాలలను, అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఆరా తీశారు. సిసికెమెరాల స్టోరేజీలు పరిశీలించి, ఆటోడ్రైవర్లతో స్నేహపూర్వకంగా పలకరించి వివరాలు రాబడుతున్నారు. అయినా దొంగలు, నేరప్రవృత్తిగల నేరస్తులు తన టార్గెట్‌అని ఆయన చూపుల్లోనే అర్థమవుతోంది. తిరుపతి అదనపుఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీ శ్రీలత, సిఐలు రామకృష్ణ, రామ్‌కిశోర్, చిన్నగోవిందు, క్రైమ్ పోలీసులతో తనదైన శైలిలో గస్తీ తిరుగుతున్నారు.పోలీసులు గస్తీ పటిష్టంగా చేయాలని, ఎవరు వస్తున్నారనేది కదలికలపై మరింత నిఘా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. మరీ ఎస్పీనే దొంగలను పట్టుకున్నా ఆశ్చర్యపోవలసిన విషయం లేదనేది తెలుస్తోంది.

# అటు పోలీసుల కొరత...ఇటు వరుస చోరీలు

**- సక్రమంగా పనిచేయని నిఘా కెమెరాలు ..పెరుగుతున్న అపరిచితులు!**



కుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : అటు కర్ణాటక, ఇటు తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న కుప్పం పట్టణంలో తరచూ చోరీ సంఘటనలు ప్రజలను ఒకింత కలవరపెడుతున్నాయి. సోమవారం నాడు ఒక్కరోజే కుప్పం పట్టణం లో రెండో చోట్ల చోరీ సంఘటనలు చోటు చేసుకున్నాయి. పట్టణంలోని ప్యాలస్ రోడ్‌లో ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో పక్క సుముఖాస్ హోటల్ వద్ద సైతం ఓ ఇంటి వద్ద చోరీ యత్నాలు జరిగా యని సిసి కెమెరాల్లో పుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఈ మధ్యనే ప్యా లస్ రోడ్‌లో పట్టపగలే ఓ యువకుడు ఓ ఇంట్లో చోరీకి యత్నించగా స్థాని కులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇలా తరచూ పట్టణంలోచోరీలుజరుగుతున్న నేపథ్యంలో ప్రజలుఆందోళన చెందుతున్నారు.

**పూర్తిస్థాయిలో లేని పోలీసు సిబ్బంది :**

కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తిస్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బంది లేరు. అర్బన్ పిఎస్‌లో రెండు ఎస్సై పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే మరో పదిమంది దాకా కానిస్టేబుల్ పోస్టులు సైతం ఖాళీగానే ఉన్నా యని సమాచారం. దీంతో ఉన్న సిబ్బందితోనే నెట్టుకురావాల్సిన పరిస్థితి. కుప్పం మున్సిపాలిటీతో పాటు కుప్పం మండలంలోని 29 గ్రామ పంచాయతీలు సైతం అర్బన్ స్టేషన్ పరిధిలోనే వస్తాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ పూర్తి స్థాయి సిబ్బందిని ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది.

**సక్రమంగా పనిచేయని నిఘా కెమెరాలు :**

కుప్పం పట్టణంలో చోరీల నివారణ, ప్రమాదాల గుర్తిం పుకు పెద్ద ఎత్తున గతంలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి రూరల్ సర్కిల్ కార్యాలయంలో 2016లో కమాండ్ కంట్రోల్‌రూం ప్రారంభించారు. అయితే ప్రస్తుతం పలు ప్రాంతాల్లో నిఘా కెమెరాలు సక్రమం గా పనిచేయడం లేదు. దీంతో పోలీసు శాఖకు ఇబ్బం దులు తప్పడం లేదు. ఈ విషయంగా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది. అవసరం ఉన్న చోట్ల సిసి కెమెరాలను ఏర్పాటుచేయాల్సి ఉంది. విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని పటిష్ట పరచాల్సి ఉంది.

**పెరుగుతున్న అపరిచితులు :**

కుప్పం పట్టణ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల పరిశ్రమలు ఉండడంతో దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడ పనిచేసేందుకు కార్మికులు వస్తుం టారు. అలాగే వివిధ వ్యాపారాల నిమిత్తం సైతం బయటి ప్రాంతాలనుంచి కొందరు వచ్చి వ్యాపారాలు చేస్తుంటారు. రైళ్ల సౌకర్యం ఉండడంతో ఎవరు ఎప్పుడు ఎక్కడనుంచి కుప్పానికి వచ్చి చేరుకుంటారో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో కుప్పం పరిసర ప్రాంతాల్లో అపరిచితుల సంచారం పెరిగిందనే చెప్పాలి. వివిధ రాష్ట్రాలనుంచి కుప్పం వచ్చి ఉన్న వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది. కాగా కుప్పం పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సైతం పోలీసు అధికారులు దృష్టి పెట్టాలి. మరో పక్క తరచూ పోలీసు శాఖ కార్డెన్ సెర్చ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# త్వరలో జగన్‌మోహన్ జైలుకు వెళ్ళటం ఖాయం

-శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రపాలనను ఐదేళ్ళ పాటు భ్రష్టుపట్టించిన జగన్మోహన్‌రెడ్డి జమిలి ఎన్నికలని త్వరలో తాము అధికారంలోకి వచ్చి 30 సంవత్సరాల పాటు పరిపాలిస్తామని కలలు కంటూ ప్రజల్ని మభ్యపెట్టటానికి ప్రయత్నిస్తున్నారని ఆరేడు నెలల్లో ఆయన జైలు ఊచలు లెక్కపెట్టడం తథ్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తేరువీదిలోని భిక్షాల గాలిగోపురం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పరిపాలన కక్షలు కార్పణ్యాలకు వేదిక కాదని కసి తీర్చుకోవటం తమ పార్టీ నాయకుడుకు తెలియదని ఏదైనా చట్టపరిధిలో చర్యలు ఉంటాయని వివరించారు.

**ఇంటింటికి వెళ్ళి అభ్యర్థించిన ఎంఎల్ఏ:**

శ్రీకాళహస్తి నాలుగుమాడావీదులు వాణిజ్య కేంద్రాలు. ఇక్కడ పురాతన కాలం నుంచి వ్యాపార సంస్థలు లాడ్జిలువెలసి ఉన్నాయన్నారు.అయితే కొందరు రోడ్ల మీదకు బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గిస్తున్నారని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. అయితే అధికారులు నాలుగుమాడావీధుల్లో మురుగునీటి కాలువకు అవతల సాయంత్రం లోపల జరుపుకోవాలని ఆదేశించారు. దాంతో జనంలో గగ్గోలు చోటు చేసుకుంది. దాంతో సాయంత్రం శాసనసభ్యుడు పోలీసు, మున్సిపల్ అదికారులతో కలసి ఇంటింటికి,దుకాణం,దుకాణం కువెళ్ళి నవ్వుతూ పలకరిస్తూ రథోత్సవం,ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా సహకరించాలని అభ్యర్థించారు. ఆయనతోపాటు తెలుగుదేశం నాయకులు విజయకుమార్ నాయుడు, రంగినేని చెంచయ్యనాయుడు, కంటారమేష్,కాసరం రమేష్, మాజీ కౌన్సిలర్ దుర్గా ప్రసాద్, ఢిల్లిబాబు, పోలూరు శ్రీనివాసులు రెడ్డి,షాకిర్‌అలి, మున్సిపల్ కమిషనర్ బియస్ గిరికుమార్, డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐలు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఏం కష్టమొచ్చిందో!

**-విశ్రాంత హెడ్‌కానిస్టేబుల్ దంపతుల ఆత్మహత్య**
**-శ్రీవారిని దర్శించుకుని...ఆయన చెంతనే అఘాయిత్యం**



తిరుమలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసులు నాయుడు దంపతులు

తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి: సుదీర్ఘకాలం పోలీసుసేవలు చేసి పదవీవిరమణ తరువాత శేషజీవితం సుఖంగా గడవాలని ప్రతి ఒక్కరూ కోరుకునే ఆశయం. అయితే అందుకు భిన్నంగా నాలుగేళ్ళక్రిందట స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన పోలీసు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు నాయుడు దంపతులు బలవన్మరణంగా తిరుమలలోని గదిలో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం వెలుగు చూసిన ఈ ఉదంతం... తిరుమల 2టౌన్ సిఐ రాముడు వివరాల మేరకు... తిరుపతిలోని అబ్బన్న కాలనీలో నివాసముంటున్న పదవీవిరణ చేసిన పోలీసు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులునాయుడు(60),భార్య అరుణ(55) శ్రీవారి దర్శనానికి గురువారం ఉదయం తిరుమలకు వచ్చారు. నందకం విశ్రాంతి భవనంలో గదిని పొందారు. ఆ దేవదేవుడి దర్శనం చేసుకున్నారు. ఆయన పేరు పెట్టుకున్న శ్రీనివాసులు కూడా తమలోని బాధను ఆ స్వామికి మొరపెట్టుకున్నట్లు ఉంది. ఆలయం నుండి గదికి వచ్చిన వాళ్ళు సాయంత్రం వరకు కుమార్తె జయశ్రీ,అల్లుడుతో ఫోన్‌లో మాట్లాడారు. మనవడు, మనవరాలితో ఫోన్‌లోనే పలకరించారు. అయితే అంతలో వారికి ఏం మనసు బాధకలిగిందో ఏమో... గదిలోనే వెంట తెచ్చుకున్న చీరతో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం ఉదయం గది ఖాళీచేయాల్సి ఉండగా చేయకపోవడంతో టిటిడి సిబ్బంది గదిని తెరచి చూడగా లోపలే చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని వుండటం కనుగొన్నారు. తిరుమల 2టౌన్ సిఐ రాముడు నందకం చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. ఇద్దరూ బలమైన కారణాలతో ఒక నిర్ణయానికి వచ్చి దంపతులు ఒకేసారి ఈ లోకం విడిచిపెట్టి వెళ్ళారు. పోలీసుశాఖలో కన్నీటిపర్యంతమయ్యారు.

**-చావుకు ఎవరూ కారణం కాదు:**

మా చావుకు ఎవరూ కారణం కాదని, మాచావుకు మేమే కారణమని ఆత్మ హత్యకు ముందు చీటిరాసి పెట్టారు. తమ దహన సంస్కారాలకు ఇంట్లో బీరువాలో ఉన్న డబ్బును వాడాలని తమ్ముడికి సూచిస్తూ చీటిలో పేర్కొనడం పథకం ప్రకారమే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. కుమార్తె, అల్లుడు తిరుమలకు చేరుకుని బోరున విలపించారు. తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అడవి జంతువుల కోసం...

# వేటగాళ్లు పన్నాగాలు

**- అడవిలో లాగిన విద్యుత్ తీగలు, రెండు కణితలు మృతి - కణితి మాంసాన్ని పట్టుకున్న అటవీశాఖ అధికారులు - భాకరాపేట ఫారెస్ట్ కార్యాలయంలో డీల్... కేసు మాఫీ! - తుమ్మ చేనుపల్లి గ్రామస్తులు వెల్లడి**



భాకరాపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: అటవీశాఖ అధికారులు తలచుకుంటే ఎంతటి కేసునైనా తొలగించగలరు .... ఎంతటి అమాయకులుపైనైనా కేసులు బనా యించగలరని తెలుస్తోంది. చేతికి చిక్కిన వేటగాళ్ళను, కణితి మాంసాన్ని వదిలేసి, అసలు ఏమి దొరకలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ తుమ్మచేనుపల్లి అటవీ సమీపంలో కొంతమంది వేటగాళ్ల అడవి జంతువుల కోసం కరెంటు తీగలు తీశారు. ఈ కరెంటు తీగలకు రెండు అడవి కణితలు మృతి చెందినట్లు సమాచారం. ఈరెండు కణిత మాంసాన్ని వేటగాళ్ళు గ్రామంలోకి తెచ్చి విక్రయించారు. ఈవిషయం అటవీశాఖ అధికారులకు తెలిసి దాడులు నిర్వహించారు. కొంచెం కణితి మాంసాన్ని, దాని కళేభారాన్ని స్వాధీనం చేసుకోని కొంత మంది వేటగాళ్ళను అరెస్ట్ చేశారు. ఇంతలో ఫారెస్ట్ అధికారులకు అధికార పార్టీ నాయకులు నుంచి ఫోన్లు రావడంతో ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. మాంసాన్ని, వేటగాళ్లను పట్టుకొని రెండు రోజులైనా ఎలాంటి చర్యలు లేవు. శుక్రవారం భాకరాపేట అటవీశాఖ కార్యాలయంలో కొంతమంది అధికార పార్టీ నాయకులు, వేటగాళ్ళు, ఫారెస్ట్ అధికారులు సమావేశమై దీనిపై ఎలాంటి కేసులు ఉండకూడదని డీల్ కుదిర్చారు. డీల్ కుదుర్చుకున్న అటవీ శాఖ అధికారులు ఎలాంటి కేసులు నమోదు చేయకుండా వేటగాళ్ళను వదిలివేశారు. పరపతి, డబ్బు, అధికారం ఉంటే ఎంతటి వారినైనా కొనచ్చునని గ్రామస్థులు శుక్రవారం తుమ్మచేనుపల్లిలో చర్చించుకున్నారు. ఈ విషయంపై భాకరపేట ఫారెస్ట్ అధికారులకు వివరణ అడగగా మాకు వచ్చిన సమాచారం మేరకు ఇళ్లలో సోదాలు జరుపగా అలాంటి ఆనవాళ్ల దొరకలేదని తెలిపారు.

# కుప్పం మున్సిపల్ ఛైర్మన్ 'భాగ్య'ం 'లక్ష్మి'కే వరిస్తుందా!

**- సానుభూతి.. సామాజిక సమీకరణాలతో సఫలం కానున్నాయా!**



న్యాయవాది భాగ్యలక్ష్మి త్రిలోక్

కుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కుప్పం మున్సిపల్ ఛైర్మన్ ఎవరనే కీలక నిర్ణయాన్ని సిఎం చంద్రబాబునాయుడు తీసుకోనున్న విషయం విదితమే. మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. వీరిలో తెదేపా నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్,మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి త్రిలోక్ సతీమణి భాగ్యలక్ష్మి త్రిలోక్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రతాప్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, వార్డు కౌన్సిలర్ సోమశేఖర్‌లు ఛైర్మన్ పదవి కోసం యత్నిస్తున్నారు. అయితే త్రిలోక్ కుటుంబం పట్ల సానుభూతితో పాటు సామాజిక సమీకరణాలు పరిశీలిస్తే ఛైర్మన్ పదవి త్రిలోక్ సతీమణి, మహిళా నేత, న్యాయవాది అయిన భాగ్యలక్ష్మి త్రిలోక్‌కే దక్కవచ్చనే ఊహాగానాలు వస్తున్నాయి. 2021లో తెదేపా అధికారంలో లేనపుడు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో న్యాయవాది డిఎస్ త్రిలోక్‌నాయుడు బరిలో దిగారు. ఈ ఎన్నికలకు సంబధించి త్రిలోక్ తన సొంత నిధులు సైతం భారీగానే వెచ్చించినట్లు సమాచారం. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయా ్యరు. అనంతరం అతన్ని పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్‌గా నియమించారు. కాగా 2023లో సిఎం చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేసిన సందర్భంగా కుప్పంలో బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా త్రిలోక్ మరో తెదేపా యువనేతతో కలసి టువీలర్‌లో వస్తుండగా ఎదురుగా వచ్చిన మరో వాహనం టువీలర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో త్రిలోక్ తీవ్రంగా గాయపడి కోమాకు చేరారు. ఈ విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబునాయుడు త్రిలోక్ ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షిసూ ్త రెండుసార్లు ఆర్థికసాయం సైతం అందించారు. ఇదిలా ఉండగా త్రిలోక్ సతీమణి భాగ్యలక్ష్మి పార్టీలో యాక్టివ్‌గా పనిచేస్తూ తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఇదివరకే సిఎం చంద్రబాబునాయుడును కోరారు. ఇదిలా ఉండగా భాగ్యలక్ష్మికి ఆమె సొంత సామాజిక వర్గం అయిన బలిజ కులస్తులు సైతం అంతర్గతంగా మద్దతు పలుకుతున్నట్లు సమాచారం. త్రిలోక్ సతీమణికి ఛైర్మన్ పదవి కేటాయిస్తే పార్టీ శ్రేణులనుంచి సైతం పెద ్దగా ఎలాంటి వ్యతిరేకతలు రావనే సమాచారం ఉంది. ఏది ఏమైనా సిఎం చంద్రబాబు నాయుడు ఛైర్మన్ పదవిపై తీసుకునే నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.


# చంద్రగిరి అమ్మాయి ఏసియా విజేత

**-సమాజిక హితంలో సాయమందిస్తా..! -భావనరెడ్డికి ముఖ్యమంత్రి అభినందనలు**



చంద్రగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చంద్రగిరి అమ్మాయి భావనరెడ్డి చిన్నతంబు మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేతగా నిలవడం ఆనందంగా వుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత భావనరెడ్డి చిన్నతంబు గురువారం తన తండ్రి రియల్టర్ సి.గోపికృష్ణతో కలసి ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా 2023లో మిస్ ఇండియా ఐకానిక్ దివా విజయం, ప్రస్తుతం మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజయం పట్ల తన అనుభవాలను ఆమె ముఖ్యమంత్రికి వివరించారు. ఈ క్రమంలో తనకు లభించిన ఈ గౌరవాన్ని సమాజ హితం కోసం వినియోగించనున్నట్లు తన మనోభావాలను సిఎంకు వివరించారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణకు (ప్లాస్టిక్‌పై) ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి తనకు అందుబాటులో వుండాలనీ, సామాజిక కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు వు ంటుందన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతానికి చెందిన గోపికృష్ణ, లక్ష్మి దంపతులు తన కుమార్తెను ఎంతో కష్టపడి ఈ స్థాయికి తీసుకురావడం పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**-మంత్రి కొల్లు రవీంద్ర ఘన సన్మానం**



ఎక్సైజ్ శాఖ మంత్రి కొట్లు రవీంద్ర మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత భావనరెడ్డి చిన్నతంబును ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రవాణా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డిలను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు ఆమెను అభినందిస్తూ దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. గోపికృష్ణ కుటుంబంతో సుధీర్ఘ అనుబంధం కలిగిన మంత్రి భావన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా రాజధానికి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో మంత్రి మరోసారి భావన రెడ్డికి కిరీటధారణ గావించి తెలుగింటి అమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమన్నారు. భావన రెడ్డి చేపట్టే సామాజిక కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో తమవంతు సహకారం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, పులికంటి మోహన్ రెడ్డి, ఆర్.బాలాజీ, ఆర్.ప్రదీప్, చెరుకూరి శేఖర్, కోటేశ్వర్ రావు, భాషా తదితరులు పాల్గొన్నారు.

# మా ఫ్లాట్‌లను పెద్దిరెడ్డి కబ్జా చేశాడూ!


**- డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్...న్యాయం చేయండి- బాధితుల ఆవేదన**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాధితుడు


తిరుపతిహెల్త్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మా ఆరు మందికి సంబంధించిన ఫ్లాట్‌లను కబ్జా చేశాడని బాధితులు ఆరోపిం చారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో బాధితులు నక్కా సుధీర్, వెంకటరామరాజు, చెంగల్‌రాయులు, రెడ్డెయ్య రాజు, నూర్జహాన్, ఫాతిమా, తనూజ, పార్వతి మాట్లాడు తూ తిరుపతి కొంకా చెన్నయ్‌గుంట లెక్క దాఖలా సర్వే నెం.174/1ఏ,1బిలోని ఆరు మందికి చెందిన 50 సెంట్ల భూమిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కబ్జా చేశారన్నారు. గత టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలలో పలు పర్యాయాలు రెవెన్యూ, పోలీస్, ఉన్నతాధికారులు,రాజకీయ నాయకుల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి అధికారంలోకి వచ్చిందని డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి మా ఫ్లాట్‌ను మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు. అంతే కాకుండా ప్రస్తుతం రెండు రోజుల నుంచి ఆ ఫ్లాట్‌లలో నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని సంబంధిత రెవెన్యూ, పోలీసులు వెంటనే ఆపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, ప్రాజెక్టుల ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా ప్రాజెక్టుల ప్రతినిధులు, అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. గరుడ వారధిలో కూడళ్లు, డివైడర్లు, గోడల సుందరీకరణ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, సిటీ ఆపరేషన్ సెంటర్, మల్టి లెవెల్ కార్ పార్కింగ్, తదితర ప్రాజెక్టులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్లు చంద్రశేఖర్, శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, మహేష్, మధు, ప్రసాద్, ఏ.ఓ. రాజశేఖర్, సి.ఎఫ్.ఓ. మల్లికార్జున, ఏ ఈ కాం ప్రతినిధులు బాలాజి, అనిల్, అఫ్కాన్స్ ప్రతినిధి స్వామి, ఐ ట్రిపుల్ సి, మల్టి లెవెల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టుల ప్రతినిధులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సత్వర న్యాయం చేయండి: ఎమ్మెల్యే




ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఎస్సీ, ఎస్టీ కేసుల్లో సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో సత్వర న్యాయం చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన డివిజనల్ లీగల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. 1989లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌ను సక్రమంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని పనిచేయాలన్నారు. పిఓఏ యాక్ట్ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ అనే అంశాన్ని ఆమె ప్రస్తావించారు. సత్యవేడు, తడ పోలీసు స్టేషన్ల పరిధిలో ఇటీవల ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. వాటిని పరిశీలించి బాధితులకు ప్రభుత్వం నుంచి రావలసిన ఎక్స్‌గ్రేషియా, న్యాయపరమైన చర్యలను చేపట్టాలని విజయశ్రీ సూచించారు. అలాగే అధికారులు ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైన వెంటనే చట్టపరిధికి లోబడి వాటిని లోతుగా పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆమె కోరారు. వీటిని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని ఆమె తెలిపారు. సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయుడుపేట, పుత్తూరు, శ్రీసిటీ డిఎస్పీలు చెంచుబాబు, రవికుమార్, పైడేశ్వరరావు, వివిధ మండలాల తహశీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా మండల అధ్యక్షుడిగా మళ్ళీ తులసీయాదవ్

పాలసముద్రం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



పాలసముద్రం మండల వైకాపా అధ్యక్షుడిగా మరోసారి తులసీయాదవ్‌ను నియమిస్తూ వైకాపా అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడిగా నియమితులైన తులసీయాదవ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై వుంచిన నమ్మకంను వమ్ము చేయకుండా కష్టపడి పని చేసి పార్టీని మండలంలో ఉన్నత స్థానంలో తీసుకెళ్ళడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా వైకాపా అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ కృపాలక్ష్మీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విఆర్వోలు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలి



**వి.కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నుంచి విఆర్వోలు గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని తహశీల్దార్ పార్వతి ఆదేశించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా సచివాలయాల్లో ఉండి అనంతరం కార్యాలయం చేరుకోవాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారంకై విఆర్వోలు అందుబాటులో ఉండాలని సూచించారు.

## తిరుచ్చి వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు



**చంద్రగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రోహిణీ నక్షత్రాన్ని పురస్కరించుకుని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు బంగారు తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాధ్, సూపరింటెండెంట్ వళ్ళంశెట్టి రమేష్‌బాబు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు భాస్కర్, గోపాల్ భట్టాచార్య, సిబ్బంది సంతానకృష్ణన్, సుబ్రమణ్యం, డివిఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్లో ఘనంగా వేటూరి ప్రభాకరశాస్త్రి జయంతి



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఎస్వీ వేదిక్ వర్సిటీలో వేటూరి ప్రభాకర శాస్త్రి 137వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా అమెరికాలోని సిలికాన్ ఆంధ్ర వ్యవస్థాపకుల కే ఆనంద్, డాక్టర్ ఆకెళ్ల వీభీషణ శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ తారక రామకుమార శర్మ, పరిశోధన ప్రచురణ విభాగ నిర్వాహకులు డాక్టర్ రాధేశ్యామ్, పీఆర్ బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** రహదారి ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో వే ఫౌండేషన్, రవాణాశాఖ, పద్మావతి మహిళా వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఖినేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్‌ఖి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ హాజరై విద్యార్థులకు సేఫ్టీ డ్రైవింగ్పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు, రవాణా శాఖాధికారులు, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అంకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ విశ్వవిద్యాలయ క్రీడల్లో ఎస్ జి ఎస్ ఆర్ట్స్ విద్యార్థులు



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** 2024-2025 విద్యా సంవత్సరంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడల్లో యస్ జి.యస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సత్యనారాయణ తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు జి నవీన్ (క్రికెట్) టీ.డిస్మిత (ఉమెన్ క్రికెట్) డి రఘునాథ్ (బ్యాడ్మింటన్), పి నందకుమార్ జూడో కె నాగేశ్వరి ఉమెన్స్ కబడ్డీ ఎం భరత్ వాలీబాల్ టీ మహేష్ ( కో కో) షేక్ బాబా ఫక్రుద్దీన్ (హాకీ) సి మాలిని (వాలీబాల్) ఎన్ఎస్ బాలాజీ (చదరంగం) లను ప్రశంసిస్తూ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఇందులో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి ముద్దుకృష్ణమనాయుడు



**విజయపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఆదర్శమూర్తి ముద్దుకృష్ణమనాయుడు అని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం దివంగత ఎమ్మెల్సీ, మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు 7వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్, గాండ్ల కండ్రిగ మిట్టలో సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. విజయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చినబాబు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు ధశరథాణా, ముని భాస్కర్ రాజు, సుధాకర్‌రాజు, ప్రభాకర్‌రాజు, తులసి రామానాయుడు, నాగభూషణం యాదవ్, హరి, మురళి, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పారిశుద్ధ్య మెరుగుపరచండి : డీఎల్‌పీవో



**విజయపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** పంచాయతీ లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని డీఎల్‌పీవో పార్వ తి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పన్నూరు గ్రా సామిరెడ్డి కండ్రిగ, మాధవరంలో పర్యటించి వివిధ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, సర్పంచ్‌లు సునందనా మనోహర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, మమతా శ్రీరాములురెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వెటర్నరీ జూడాల వినూత్న నిరసన



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో జూడాల సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఇందులో భాగంగా శుక్రవారం విద్యార్థులు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పులివర్తినాని కలసి వినతిపత్రం సమర్పించి తమకు న్యాయం చేయాలని విన్నవించారు.

## ఆటో బోల్తా : ఇద్దరికి గాయాలు



**చారాల(చౌడేపల్లి), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. చౌడేపల్లి-పలమనేరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న ప్రయాణీకులను తరలించే ఆటో వస్తుండగా, మార్గ మధ్యలోని చారాలకు సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బంగారుపాళెంకు చెందిన భానుప్రియ(10), నిఖిల్(8) లకుగాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని 108సిబ్బంది గణేష్, ప్రసాద్‌లు స్థానిక ఆరోగ్యకేంద్రానికి తీసుకురాగా ఇక్కడ వారిద్దరి ఆరోగ్య పరిస్థితి విషయ మించడంతో మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


## క్రీడలతో మానసికోల్లాసం సాధ్యం

– బిసిఎస్ (గ్రూప్స్) ఛైర్మన్ బిసి నాగరాజ్



**కుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రీడలతో మానసికోల్లాసం సాధ్యమని బిసిఎన్ (గ్రూప్స్) ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలు సైతం లభిస్తాయని పేర్కొన్నారు. క్రీడలతో మానసిక, శారీరక అలసత్వం దూరమవు తుందన్నారు. ఈసందర్భంగా వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో వైస్ ఛైర్మన్ సునీల్ రాజ్, సిఇఒ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, పిడి సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్‌ను కలిసేందుకు సైకిల్‌పై దివ్యాంగుడు



**శాంతిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మండలంలోని కోలాల తిమ్మనపల్లికి చెందిన దివ్యాంగుడు, జనసేన కార్యకర్త అయిన బాలకృష్ణ తన అభిమాన నటుడు, జనసేన అధినేత, డి.సిఎం పవన్ కళ్యాణ్‌ను నేరుగా కలవాలని నిర్ణయించుకున్నాడు. దీంతో తన వద్ద ఉన్న ట్రైసైకిల్ ద్వారానే విజయవాడకు చేరుకోవాలని భావించి శుక్రవారం తన మూడు చక్రాల వాహనంలో విజయవాడకు బయలుదేరాడు.

## ఇంటింటికీ బుట్టలు పంపిణీ



**శాంతిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండలంలోని పంచాయతీ కే ంద్రమైన రాళ్లబూదుగూరు నేరుగా ప్రజల ఇళ్లనుంచి తడి,పొడి చెత్త సేకరణకు గాను పంచాయతీ తరపున ప్రజలకు చెత్తబుట్టలు పంపిణీ చేశారు. తడి,పొడి చెత్తను వేర్వేరుగా పంచాయతీ కార్మికులు సేకరిస్తారని అందుకు ప్రజలు సహకరించాలని సర్పంచ్ లక్ష్మి మురుగేష్ కోరారు. కార్యక్రమంలో నేతలు బిఎం కుమార్, మణి, బసవరాజు, జయరాజ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల దినోత్సవంను విజయవంతం చేయాలి



**శాంతిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఈనెల 10వతేది జాతీయ నులిపురుగుల దినోత్సవంను విజయవంతం చేయాలని ఎంపిడిఒ పిఆర్‌కుమార్ ఆదేశించారు. స్థానిక మండల కార్యాలయంలో నులిపురుగుల నివారణ పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో 7148మాత్రలను 01-19 ఏళ్లలోపు వారికి అందించాలని సూచించారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి శిక్ష

**శాంతిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి న్యాయమూర్తి ఏడు రోజుల జైలుశిక్ష లేదా పదివేల రూపాయల జరిమానా విధించినట్లు రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ తెలిపారు. వాహనాల తనిఖీ సందర్భంగా మద్యం తాగి వాహనం నడిపిన వేటగిరి కొత్తూరుకు చెందిన పురుషోత్తంపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి తీర్పు ఇచ్చారన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పవన్ కళ్యాణ్ మెచ్చిన సోమల సభ

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నియోజకవర్గంలో సోమల సభ విజయవంతం కావడమే కాకుండా, రెండు దశాబ్దాలుగా అక్రమాలకుగురైన పుంగనూరు నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించిందని జనసేన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలపడం ఎంతో సంతోషదాయకమని జనసేన నాయకుడు ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన తన గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సోమలలో ఏర్పాటు చేసిన నాగబాబు సభ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాత్మకమైందని, వైకాపా గుండాలను, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి అరాచకాలను ప్రశ్నిస్తూ నాగబాబు పుంగనూరు జనసేన అండగా ఉంటుందని పేర్కొనడం హర్షణీయమన్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు మండలాల గ్రామాల కార్యకర్తలు నాయకులు అందరి వలనే నాగబాబు సభ విజయ వంతమైన తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి పుంగనూరులో పవన్ కళ్యాణ్‌తో పెద్ద ఎత్తున సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, పగడాల రమణ విరూపాక్షి చిన్న రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను కలిసిన...బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ షణ్ముగం



**చిత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ, చిత్తూరు మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ పి.షణ్ముగం శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. జాతీయ దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ షణ్ముగం వారితో మాట్లాడుతూ బిసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో బిసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని, దేశ వ్యాప్తంగా బిసీల లెక్కల జనాభా తీయాలని, కేంద్రంలో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శాంతిపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : స్థానిక 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్ల మరమ్మతు పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో డిఇ హిమ్మత్ సాగర్ తెలిపారు. శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల పరిధిలో ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట దాకా సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## రేపు దళిత నాయకులు సమావేశం

పూతలపట్టు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు జై భీమ్ ఏప్రిల్ 14 తేదీన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకొనుటకు తగిన ప్లానింగ్, కార్యాచరణ చేసుకొనుటకు మండల ప్రజల సలహాలు సూచనలు తీసుకొని జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకొనుటకు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం నందు పాలు పంచుకోవాలని కోరుతూ అంబేద్కర్ భవనం నందు ఈ నెల 9వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగు కార్యాచరణ సమావేశానికి ఆహ్వానం పలుకుతున్నామని పిలుపునిచ్చారు.

## పాఠశాల విద్యార్థులకు చేయూత




**వెదురుకుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఓ ప్రవేటు గృహ రుణ సంస్థ విద్యార్థులకు అవసరమైన సామాగ్రి, పాఠశాలకు కావలసిన ఫర్నీచర్స్ అందజేసిన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రంలోగల ఉన్నత పాఠశాలకు తిరుపతికి చెందిన ఇన్‌ఫినిటీ ఫైన్‌క్రాఫ్ సేలిషన్ ప్రవేటు కంపెనీ విద్యార్థులను ప్రోత్సహించి రాణించేలా తమ వంతు పాఠశాలకు లక్ష రూపాయాల విలువైన వస్తు సామాగ్రి అందించారని చెప్పారు. ఈ సందర్భంగా కంపెనీ ఎండి శ్రీకాంత్ మాట్లాడుతూ సాయం అందించి పుచ్చుకుని విద్యార్థులు చదువులలో రాణించాలన్నారు. విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్‌లు, రెండు బీరువాలు, ఇరవై కుర్చీలు, సౌండ్ సిస్టెంటమ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ మెహన్, సభ్యులు శివ, మురళి, వినాయక రెడ్డి, గోపి, లోకేష్, దామోదర్‌రెడ్డి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనకరాజమ్మ నివాళి అర్పించిన నాయకులు



**వెదురుకుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** పెరుమాళ్ళపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ రమేష్ తల్లి కనకరాజమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో టీడీపీ క్లష్టర్ ఇన్‌చార్జీ మోహన్ మురళి ఆధ్వర్యంలో మృతదేహంకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సర్పంచ్ బండి శశిఆనంద రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతరెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కొమరగుంట గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, జనసేన నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల అధ్యక్షులుగా కామసాని



**వెదురుకుప్పం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కామసాని పద్మనాభరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా పద్మనాభరెడ్డి మాట్లాడుతూ గతంలో పార్టీకి అందించిన సేవలు గుర్తించి మరోసారి మండల పార్టీ అధ్యక్షత బాధ్యతలు తనకు అప్పగించడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తన పదవి కేటాయించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ డిప్యూటీసీఎం నారాయణస్వామికి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జీ కృపాలక్ష్మీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గంటావూరులో ముమ్మరంగా పట్టాల తనిఖీలు



**పలమనేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** పట్టణంలోని గంటావూరులో ముమ్మరంగా ప్రభుత్వం పేదలకు అందించిన పట్టాలు, ఇంటి స్థలాలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ ఇన్బనాధన్ ఆయన సిబ్బందితో గత నాలుగు రోజులుగా గంటావూరులోని ఇంటి పట్టాలను తనిఖీ చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం గంటావూరులోని బిసి కాలనీలో ఇంటి పట్టాలు మరియు ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సుమారు 40 శాతం పట్టాల తనిఖీలు చేపట్టామని, పూర్తిస్థాయిన తనిఖీలు చేపట్టి ఖాళీ స్థలాలను గుర్తించడం జరుగుతుందన్నారు. తొలగించిన పట్టాలు, ఆక్రమణలను గుర్తించి వాటిపై నివేదికలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని, ఆ స్థలాలు అర్హులకు పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారని తహసీల్దార్ తెలిపారు. విఆర్‌ఓలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియాణాం నయనం ప్రధానం : డాక్టర్ పవన్



**చౌడేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సర్వేంద్రియాణాం నయనం ప్రధానమని వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో కోలార్ జాలప్ప ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి జబ్బుల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. చుట్టుపక్కల నుంచి వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 6గురు శస్త్రచికిత్స కొరకుఎంపికయినట్లుతెలిపారు. జాలప్పకంటివైద్యనిపుణురాలుడాక్టర్‌రచన, ఆసుపత్రిసిబ్బందిపాల్గొన్నారు.

## పొదలపల్లి అగ్ని ప్రమాదం



**చౌడేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** చౌడేపల్లి పరిధిలోని పొదలపల్లి వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో కర్పూరం చెట్లు దగ్ధమయిన సంఘటన చోటు చేసుకొంది. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేరకు...పొదలపల్లి నరేష్‌కు చెందిన పొలానికి ఆనుకొని వున్న కర్పూరం చెట్లకు నిప్పంటుకొంది. స్థానికుల సమాచారం మేరకు తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసారు. లేనట్లైతే పక్కనే వున్న నివాస గృహాలకు నిప్పంటుకొనేది. దీంతో ప్రమాదం తప్పింది. ఆకతాయిలు దూమపానం సేవించి ఆర్పకుండా పడేయడం వల్లనే ప్రమాదం జరిగినట్లు ఆయన వివరించారు.

## నులిపురుగుల నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యం

చౌడేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పూజ అన్నారు. ఈనెల 10న జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆరోగ్య కేంద్రంలో సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. పిహెచ్‌సి వైద్యుడు నవీన్‌కుమార్, సూపర్‌వైజర్ బాహుద్దీన్ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిలకు చేయూత తెలుగుదేశంలోనే సాధ్యం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసిలకు సాధికారికత, చేయూత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం, దేశం నాయకుడు నారాచంద్రబాబు నాయుడుకే సాధ్యమని బిసి నాయకులు అన్నారు. తెలుగుదేశం ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ నేడు రాష్ట్రంలోని బిసిలకు అన్ని రంగాల్లో 34శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబునాయుడుకు శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత పాలనలో పట్టించుకోని పాలకులు నేడు ముసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి విభాగం నాయకులు రాష్ట్ర నాయకులు డాక్టర్ ఉమేష్‌రావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మిన్నల్ రవి, నెమళ్ళూరు బుజ్జి, మునిరాజాయాదవ్, భాస్కర్, మణి, ఉపేంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రమాబాయి అంబేద్కర జయంతి


**శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతా రమాబాయ్ అంబేద్కర్ జయంతి ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ వెంకటసుబ్బలక్ష్మి సారధ్యంలో కార్యక్రమాలు రూపొందించారు. ఈ కార్యక్రమాల్లో సుబ్బలక్ష్మి, జనార్ధన్‌నాయుడు, పోతురాజు, శివకుమార్, నాగమణి, మునికృష్ణరెడ్డి, సుచరిత తదితరులు హాజరయ్యారు.

## రాత్రి 11 గంటల వరకు తిరిగితే కేసులు : డిఎస్పీ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** అనుమానాస్పద వ్యక్తులు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ వాహనాలు నడిపితే చర్యలు తప్పవని డిఎస్పీ నరసింహమూర్తి హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి 11గంటలకు వీధుల్లో సంచరిస్తున్న 21మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు వీరిలో ఇద్దరు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవ్వరైనా కనిపించినా వెంటనే తమకు పిర్యాదుచేయాలని శివయ్య పవిత్ర ఉత్సవాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## టీచర్‌ను...సస్పెండ్ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



పత్రికా ప్రకటన

**తొట్టంబేడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులకు ప్రేమ పాఠాలు వ్యవస్థను నవ్వుల పాల్జేసిన సంఘటన చోటు చేసుకుంది. విద్యార్థినులను మానసిక వేదనకు గురి చేసిన ఉపాధ్యాయుని విద్యాశాఖ ఇంటికి పంపుతూ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆతన్ని తప్పించుటకు కొందరు ప్రయత్నం చేయటం గమనించదగ్గ విషయం. ఈసంఘటనపై విద్యార్థులను, తల్లిదండ్రులను విచారించారు. ప్రధానోపాధ్యా యురాలిపై డిఈవో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విచారణ జరిపిన తర్వాత ఎగువసాంబయ్యపాళెంలోని పాఠశాలలో చదువుతున్న తరగతి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవరిస్తున్నారని ఆరోపణలపై ప్రాథమిక నివేదికల ఆధారంగా ఉపాధ్యాయుడును విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు.

## అక్రమ ఇసుక రవాణాపై తహశీల్దార్ ఉక్కుపాదం



చంద్రగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న విమర్శలకు చెక్ పెడుతూ తహశీల్దార్ శివరామ సుబ్బయ్య ఉక్కుపాదంతో అణచి వేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై తహశీల్దార్ ప్రత్యేక దృష్టి సారించి 3 బృందాలతో రెవెన్యూ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణతో ఈ బృందాలు వరుస దాడులు నిర్వహిస్తూ అక్రమార్కులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 5 ట్రాక్టర్లు, ఒక జెసిబిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే మార్గ మధ్యలో జెసిబితో డ్రైవర్ పరారు కావడంతో దీనిపై విచారణకు ఆదేశించారు. పట్టుబడిన జెసిబి దారితప్పడంతో పోలీసులు, రెవెన్యూ సహకారంపై ఆరా తీస్తున్నారు. అనుమతులు లేకుండా జెసిబిలతో ఇసుకను తోడితే చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరించారు.

## ఆదర్శనీయుడు గాలి ముద్దుకృష్ణమ నాయుడు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దివంగత మాజీ మంత్రి గాలి ముద్దు కృష్ణమ నాయుడు ఆదర్శనీయుడని నగరి ఎంఎల్‌ఏ గాలి భానుప్రకాష్ కొనియాడారు. తన తండ్రి 7వ వర్ధంతిని పురస్కరించుకుని ఎంఎల్‌ఏ శుక్రవారం వెంకట్రామాపురంలోని ముద్దు ఘాట్‌కు వెళ్ళి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. అనంతరం కమ్మపల్లి పిహెచ్‌సిలో దుప్పట్లు, దిండు కవర్లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జావీద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి చినబాబు, రజినీకాంత్, మాజీ ఎంపిటిసి సురేష్, టిడిపి నాయకులు మధు, మునిరత్నం నాయుడు, బాల సురేష్, పాలడుగు చంద్రశేఖర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో సెవెన్ హిల్స్ విద్యార్థుల ప్రతిభ


**రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**



వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఏజిఎస్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్‌బాబు అన్నారు. ఏజిఎస్ హెల్త్ ప్రతినిధులు రాజేషయ్య, శివసాయికళ్యాణ్, సందీప్‌లు విద్యార్థులకు వ్రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 44 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.3 లక్షలు వేతనంగా లభిస్తుందన్నారు. కరస్పాండెంట్ ఎం.సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీరాజశ్యామలాదేవి నవరాత్రులు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో శుక్రవారం మహాపూర్ణాహుతితో శ్రీరాజశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. పీఠాధీశ్వరి రమ్యానందభారతి స్వామి ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. నూతన వస్త్రాలు, వివిధ రకాల ఆభరణాలతో అమ్మవారిని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలోనే స్త్రీమూర్తులకు సువాసిని పూజ చేశారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- ప్రజలకి అండగా ఉండే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం**
**- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్**



గూడూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో స్థానిక గమల్లపాలెంలో బీజేవైఎం కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ సూచనల మేరకు బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి సూచన మేరకు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు సర్కిల్ క్రాస్ రోడ్ వద్ద చెన్నై కోల్కత్తా హైవే నందు తరచూ ప్రమాదాలు జరుగుతూ అనేక మంది మరణించడం అదే విధంగా గాయాలు పాలైయ్యారు. ఈ ప్రమాదం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 45.82 కోట్లతో చిల్లకూరు క్రాస్ రోడ్ వద్ద అండర్ పర్స నల్ నిర్మించాలని నిర్ణయం తీసుకొని నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారికి ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం కార్యదర్శి ప్రదీప్, యువతులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన చెన్నై కార్పొరేషన్ ఉద్యోగి మృతి

తడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: తడ మండలం పులివేంద్ర వద్ద ఈ నెల 4న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రావినూతల శీనయ్య చెన్నైలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు మండలం గుడిపల్లిపాడు గ్రామానికి చెందిన శీనయ్య (60) చెన్నై కార్పొరేషన్‌లోని జోన్ 6లో పనిచేస్తున్నాడు. ఈ కారణంగా తమ కుటుంబం చెన్నైలోని అంబత్తూరులో నివసిస్తోంది. ఈ నెల 4న అంబత్తూరు నుంచి స్వగ్రామం గుడిపల్లిపాడుకు మోటార్‌బైక్‌పై వెళుతుండగా, తడ మండలం పులివేంద్ర వద్ద బైక్ బోల్తాపడటంతో డివైడర్‌కు తగిలి తీవ్రం గాయాలయ్యాయి. అయితే అప్పుడు ఏదో వాహనం ఢీకొని ప్రమాదానికి గురైనట్లు భావించారు. అప్పట్లో మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తీసుకెళ్లామని ఆయన భార్య దొరసానమ్మ పోలీసులకు తెలిపింది. ఈలోగా శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ అతను చెన్నై కెఎంసి ఆసుపత్రిలో మరణించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు తడ పోలీసులు చెన్నైకి వెళ్లి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు శవాన్ని అప్పగించారు.

## నేడు విద్యుత్ సరఫరా కట్

తడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : తడ మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సంబంధిత ఏఇ మురళీ తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జెట్టి నిర్మాణానికి స్థల పరిశీలన



కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కోట మండలం కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో మత్స్యకారుల కోసం జెట్టి నిర్మాణానికి అధికారులు స్థల పరిశీలన చేశారు. మత్స్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం తహశీల్దార్ కె.జయజయరావు, మెరైన ఎస్ఐ శివసౌమ్య, ఎఫ్‌డిఓ రెడ్డినాయక్, సర్వేయర్ గోపిరెడ్డి, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ నాగరాజు ఈ పరిశీలన చేశారు. ఆ స్థలం వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామని తహశీల్దార్ జయజయరావు తెలిపారు.

## స్టెమీతో గుండెకు భరోసా

**- ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులోకి వైద్యం - గుండెపోటుకు చికిత్స**

కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రూ.లక్షల్లో ఖర్చు చేసి అప్పులపాలయ్యే బాధ నుంచి విముక్తి కల్పించేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గుండె నొప్పి చికిత్స అవసరమైన మందులను జిల్లాలోని అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రాంతీయ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచారు. గుండెపోటు లక్షణాలు ఉన్న వారు మొదటి గంటలోనే (గోల్డెన్ అవర్) సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లాలి. అక్కడ వైద్యులు ప్రాథమిక పరీక్షల అనంతరం గుండె సంబంధిత వ్యాధిగా గుర్తిస్తే రూ.45 వేలు విలువైన స్టెమీ ఇంజక్షన్ ఉచితంగా అందజేసి ప్రాణాపాయం లేకుండా చికిత్స అందించనున్నారు. ఆ మేరకు కోట ప్రభుత్వాసుపత్రిలో కూడా స్టెమీ ఇంజక్షన్ అందుబాటులో ఉందని కోట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూపా చెప్పారు.

## దరఖాస్తులకు ఈ నెల 12 వరకు గడువు

కోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపిడిఓ వేణు తెలిపారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ కాపు,కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఈ నెల 12వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని కోట ఎంపిడిఓ తెలిపారు.

## అర్హులకు రుణాలు అందజేయాలి : ఎంపిడిఓ



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల పరిధిలో అర్హులకు రుణాలను అందజేయడంలో బ్యాంకులు కృషి చేయాలని ఎంపిడిఓ ప్రమీలారాణి అన్నారు. శుక్రవారం సూళ్లూరుపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మూడు మండలాల వివిధ బ్యాంకుల మేనేజర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఎల్‌డిఎం విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్యాంకుల్లో రుణాలు పురోగతిని పరిశీలించారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు మైనారిటీ కార్పొరేషన్ లోన్లు అందజేయడానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపిడిఓలు, ఏపిఎంలు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కోత

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: సూళ్లూరుపేట, మన్నారుపోలూరులోని 220 కెవి మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత అమల్లో ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఇ ఆర్.శేఖర్ శుక్రవారం తెలిపారు. మన్నారుపోలూరు సబ్‌స్టేషన్ పరిధిలోని మన్నారు పోలూరు, తడ మండలంతో పాటు సూళ్లూరుపేటలోని రైల్వేగేటు పడమర వైపు, సూళ్లూరు, బజారువీధి, గుమ్మడి వీధి, పరమేశ్వరినగర్, జిఎన్‌టి రోడ్డు, సాయినగర్ ప్రాంతాల్లో విద్యుత్ కోత అమల్లో ఉంటుందని తెలిపారు.

## దరఖాస్తు చేసుకునేందుకు 12వ తేదీ వరకు

వెంకటగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 12వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల ఏడో తేదీ లోపల మొదట సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని గడువుండగా దీన్ని ప్రభుత్వం పొడిగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నేడు విద్యుత్ కోత:**

పట్టణంలోని 132 కెవి సబ్ స్టేషన్ లో శనివారం మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత విధిస్తున్నామని డి ఈ ముని రవిచంద్ర తెలిపారు. వెంకటగిరి టౌన్,వెంకటగిరి రూరల్,డక్కిలి,బాలాయపల్లి మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు వినియోగదారులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## విషజ్వరాలు నియంత్రణకు ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే




నాయుడుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : గ్రామాల్లో విషజ్వరాల నియంత్రణకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశించారు. శుక్రవారం నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కలిస్తూ మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవికాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో ప్రజలకు తాగునీరు అందించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి,ఎంపిడిఓ సురేష్‌బాబు, పశుసంవర్ధక శాఖ ఎడి గోవర్ధర్‌రెడ్డి, ఎవో గణేష్,ఎపిఓ ఎస్‌డి షీలు,ఎంఈఓ మునిరత్నం,వైద్యధికారి శంకరయ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్రస్ట్‌చే రాజనేని గోరుముద్ద కార్యక్రమం



చిల్లకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో ప్రతి సంవత్సరం మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు నిర్వహిస్తున్న రాజనేని గోరుముద్ద కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాలలో ఆయన చేతుల మీదగా ప్రారంభించి పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పేదరికం అంటే ఏమిటో ఆయనకు బాగా తెలుసునని, పరిస్థితిని గుర్తుంచుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరి పదిమందికి సహాయ పడాలన్నారు. క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి రూ. 10,116 ట్రస్ట్ తరఫున అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు,పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, నెల్లూరు రూరల్ ఎంఈఓ అబ్దుల్ హమీద్, శివ సుబ్రహ్మణ్యం, పీవీకే రెడ్డి, రాజేంద్రారెడ్డి, బాబు, అన్వేష్, కిరణ్‌రెడ్డి, మునిభాస్కర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై నేడు సమన్వయ సమావేశం : ఎంపీడీవో

బాలాయపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: 17వ విడత సామాజిక తనిఖీ (2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31 వరకు) జరిగిన పనులకు సంబంధించిన సమన్వయ సమావేశం శనివారం ఉదయం స్త్రీశక్తి భవనం సమావేశ మందిరంలో ఏర్పాటు చేశామని ఎంపీడీవో డీజే వినీల్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశమునకు అందరూ ఉపాధి సిబ్బంది మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఈ వారి సిబ్బంది ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈ వారి రికార్డుల తోటి హాజరు కావాలని కోరారు.

## ముద్దుకృష్ణమ హయాంలోనే నగరి అభివృద్ధి

**-ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**




పుత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : దివంగత నేత గాలి ముద్దుకృష్ణమనాయుడి ఏడో వర్ధంతి శుక్రవారం టిడిపి పట్టణాధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానిక కార్వేటినగరం రోడ్డు కూడలిలో ముద్దుకృష్ణమ చిత్రపటానికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు హయాంలోనే నగరి నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పుత్తూరు పట్టణంలో రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ తదితర అభివృద్ధికి పనులకు ఆయన అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. అనంతరం పుత్తూరు ప్రభుత్వాస్పత్రిలో దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య, పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు ఎన్.ఎన్.ధనపాల్, ఎ.బాలాజీ, సీనియర్ నాయకుడు డి.ఎస్.గణేష్, మాజీ ఎంపిటిసి కోట గజపతి తదితరులు పాల్గొన్నారు.

## నగరి నియోజకవర్గ అభివృద్ధికి ముద్దు కృషి : విజయ్‌బాబు



పుత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గ అభివృద్ధికి దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఎనలేని కృషి చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు తెలిపారు. ముద్దుకృష్ణమ ఏడో వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎంబి రోడ్‌లోని తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కూడా ముద్దుకృష్ణమ తనదైన శైలిలో ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు దాసరి విజయ్‌చౌదరి, ధనపాల్, కుమార్‌రెడ్డి, పోతుగుంట రమేష్, చంద్రయాదవ్, దాసరి అజయ్‌చౌదరి, మణికంఠ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి అభిషేకసేవలో సిఎస్ విజయానంద్



తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొన్నారు. శుక్రవారం వేకువజామున ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఈఓ శ్యామలరావు ,ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు.

## అభివృద్ధిని వక్రీకరించవద్దు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి రూపు రేఖలు మార్చుటకు తెలుగుదేశం నాయకులు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతుంటే కొందరు వైకాపా నాయకులు వక్రీకరించి లబ్ధిపొందుటకు ప్రయత్నించటం దారుణమని తెలుగుదేశం నాయకులు శివమెత్తారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంను పట్టణ అధ్యక్షుడు జి.విజయ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల పక్షపాతి తెలుగు దేశం ప్రభుత్వం అన్నారు.శ్రీకాళహస్తి పట్టణాన్ని సుందరీకరణలో భాగంగా పానగల్‌లో రోడ్ల వెడల్పుతో పాటు మధ్యలోని డివైడర్లును వెడల్పు చేస్తున్నారు.ఈ నేపధ్యంలో పంచాయతీరాజ్ అతిధి గృహానికి ఎదురుగా గతంలో గౌడ్ సంఘ సభ్యులు స్వర్గీయ గౌతులచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. గౌతులచ్చన్న విగ్రహాన్ని రోడ్డు వెడల్పు కార్యక్రమాల్లో తీసి ఏర్పాటు చేసామన్నారు. అయితే కొందరు దీనిని రాజకీయం చేయటానికి ప్రయత్నించటం తగదన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్,పట్టణమైనారిటి అధ్యక్షుడు షఫీ,రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధానకార్యదర్శి ఇర్లగోపి, గౌడ సంఘ అధ్యక్షులు దొరబాబు,సభ్యులు వివేక్, టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ ఢిల్లిబాబు, కె.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల కాలనీలో ఇల్లు తొలగింపు



రేణిగుంట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : రేణిగుంట మండలం తూకివాకం వెళ్లే మార్గంలోని గువ్వల కాలనీలోని సుమారు 25ఇళ్ళను పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరింపజేసి జెసిబిలతో చెన్నై తిరుపతి మూడవ రైల్వే లైన్ అభివృద్ధిలో భాగంగా రెవిన్యూ అధికారులు శుక్రవారం తెల్లవారు జామున తొలగించేశారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, రేణిగుంట తాహసిల్దార్ సురేష్ బాబు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాస్, అర్బన్ సీఐ శరత్చంద్ర, రూరల్ సీఐ మురళీకృష్ణ, ఏర్పేడు సీఐ జై.చంద్ర, అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, గాజుల మండ్యం ఎస్సై సుధాకర్, ఏర్పేడుఎస్సై శ్రీకాంత్ దాదాపు 300 మంది పోలీసు బలగాలు తొలగింపు ప్రక్రియలో పాల్గొన్నారు. బాధితులకు నష్టపరిహారం అందినట్లు రెవిన్యూ అధికారులు అంటున్నారు. నష్ట పరిహారం అందుకున్నప్పటికీ బాధితులు స్థలాలను ఖాళీ చేయలేదన్నది అధికారుల వాదన. ఇళ్లను తొలగించడం పట్ల సిపిఎం పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఓ.వి.రమణ తీవ్రంగా ఖండించారు. నిర్వాసితులకు రైల్వే శాఖలో ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## పార్థసారధిస్వామిగా గోవిందుడు దర్శనం



తిరుపతి(రవాణ),ఫిబ్రవరి 7ప్రభాతవార్త: తిరుపతిలోని శ్రీగోవిందరాజ స్వామి ఆలయం పుష్కరిణిలో శుక్రవారం సాయంత్రం పార్థసారధి స్వామి అలంకరణలో తెప్పపై గోవిందరాజులు విహరించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారి ఉత్సవమూర్తిని పార్థసారదిస్వామి అలంకరణలో తెప్పపై వేంచేపు చేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు.

## రేపు సరిగమప సింగింగ్ యూత్‌ఐకాన్

తిరుపతి,ఫిబ్రవరి 7ప్రభాతవార్త: వినోదం అందిస్తున్న జీతెలుగు ఆదివారం(రేపు) సాయంత్రం అద్భుతమైన ప్రదర్శనతో పాపులర్ షో సరిగమప సీజన్ 16 ది నెక్స్ సింగింగ్ యూత్‌ఐకాన్ సాయంత్రం 6గంటలకు అలరించనుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్యఅతిధులుగా సాగిన ఈ కార్యక్రమం ప్రేక్షకులు రేపు రాత్రి చూసి ఆనందించాలని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు.

# గూడూరు డివిజన్

## న్యాయ విజ్ఞాన సదస్సు




గూడూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో జిల్లా జడ్జ్ షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, పౌర హక్కులకు ఎవరూ భంగం కలిగించకూడదని, సమాజంలో అందరితోనూ ఐకమత్యంగా కలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బి.రాజేష్, బార్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు, అడ్వకేట్లు పార్వతయ్య, మహబూబ్ బాషా, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రియాజ్ జన్మదిన వేడుకలు



గూడూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార: పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీరాజ్ డివిజన్ నందలి అసోసియేషన్ రూము నందు ఇంజనీర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు బాలింతలకు బేబీ కిట్లు, పండ్లును అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్లు బి.శీనయ్య, వి.వి.దయాల్, క్లబ్ సభ్యులు మదనమేటి రమణయ్య, క్లబ్ అధ్యక్షులు ఆర్. రవిచంద్ర, క్లబ్ మాజీ అధ్యక్షులు జక్కం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కళ్యాణ సాయి, జగదీష్ చంద్ర, ఆర్ఎస్ మొబైల్స్ రాధాకృష్ణ,డిఎస్ఆర్‌మొబైల్స్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.


## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జూనియర్ సివిల్ జడ్జి ఓ అనూష**




వెంకటగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి ఓ అనూష తెలిపారు. వెంకటగిరి ఆర్టీసీ డిపోలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ చట్టాలు తెలుసుకుంటే నేరాలు చేయరని తెలిపారు. కార్మికులకు అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. సీనియర్ న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ బాండెడ్ లేబర్ విధానం లేదని తెలిపారు. ఎవరైనా బానిసత్వంగా పని చేస్తే చట్టరీ చర్యలు తీసుకుంటారని చెప్పారు. సమావేశంలో డిఎం రామకృష్ణ న్యాయవాదులు ఎంఎస్ గిరిజాకుమారి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివలింగంపై నాగుపాము పడక!



చిల్లకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామంలో వెలసి వున్న భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి, భగవతీ శ్రీశ్రీశ్రీ వెంకటాంభ ఆశ్రమం నందు వెలసిన శివలింగంపై నాగుపాము పడక విపి కూర్చోంది. ఉదయం నుండి అలాగే నాగుపాము కదలకుండా ఉండడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు



గూడూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి గీతా కుమారి హెచ్చరించారు. శుక్రవారం గూడూరు రెండవ పట్టణం సమీపంలోని గాంధీ నగర్, పరిసర ప్రాంతాల్లో మందుబాబులు మద్యం సేవించే బహిరంగ ప్రదేశాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డిఎస్పి గీతా కుమారి మాట్లాడుతూ ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సిఐ శ్రీనివాస్, ఒకటో పట్టణ సిఐ శేఖర్‌బాబు, కానిస్టేబుళ్లు, స్థానిక మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలందరికీ నులి పురుగులు వాడాలి



వాకాడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: వాకాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలకు తప్పనిసరిగా నులిపురుగులు వాడాలని వైద్య అధికారి రంగ దీప్తి అన్నారు. శుక్రవారం వాకాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠ శాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్య క్రమం ఘనంగా జరిగింది. ముఖ్యంగా పిల్లలందరూ తప్పనిసరిగా నులి పురుగులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ భూషితశ్రీ చాముండేశ్వరి దేవి



పుంగనూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : దుష్ట నివారిణి, కష్టసంహారిణీ సకలభయ హారిణిగా, పుంగనూరు పొలిమేరలో కొలువైన గ్రామదేవత సమస్తలోకాలు కీర్తించబడే శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి శుక్రవారం సుగంధ ద్రవ్య స్నాన భరితయై నవవిధ పుష్పాలంకరణ భూషితయై దర్శనమిచ్చారు. జనసేన పార్టీ అధినేత ఎన్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ధర్మకర్త గారు నిర్మించి కొలువు చేస్తున్న స్త్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దశమి శుక్రవారం అమ్మవారికి ఘనంగా పూజలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపకుడు వేణుగోపాల్‌రెడ్డి ఉష్రశ్రీ దంపతులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఆలయ రాజగోపుర నిర్మాణం సంకల్పం చేసుకొని భూమి పూజ నిర్వహించిన అనంతరం వచ్చిన శుక్రవారం రోజున అమ్మవారికి పెద్ద ఎత్తున కానుకల సమర్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం చే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గిరి నుంచి రక్షణ కల్పించండి

**- బాధితురాలు భాగ్యలక్ష్మి ఆవేదన**




తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : హథీరాంజీ భూములను సైతం కబ్జా చేసిన గిరిధర్ మురారి అలియాస్ భూ కబ్జాదారుడు తమ భూమిని సైతం కబ్జా చేసి, అందులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నాడని చంద్రగిరికి చెందిన ఆర్. భాగ్యలక్ష్మి కన్నీటి పర్యంతం అయ్యారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన భర్త చంద్రశేఖర్‌తో కలిసి తన గోడును విన్నవించుకున్నారు. రేణిగుంట మండలం, కొత్తపాలెం గ్రామ లెక్కదాఖలా సర్వే నెం.104/1ఏ, 5ఏలో మొత్తం 3.86 ఎకరాల భూమికి 2002లో అప్పటి రెవెన్యూ అధికారులు తమ పేరిట పట్టా ఇచ్చారన్నారు. అయితే మఠం గిరి, కన్నలి మోహన్‌రెడ్డి, కురకాలువ నాగరాజులు కలిసి తమ భూమిని కబ్జా చేసి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం దారుణమన్నారు. దీనిపై పోలీసులు,రెవెన్యూ అధికారులకు పలు పర్యాయాలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితురాలు, ఆమె భర్త, కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

**CLASSIFIED**

I,**SHAIK NAFEES BANU** (old name), R/at Madithadu, T.Sundupalli, Annamaya Dist, A.P., I have changed my name to **SHAIK NAFEEZ BANU** (New Name) W/o Shaik Imranali